మా సమస్యలు పరిష్కరించాలి : జిల్లా ఆశా వర్కర్ల సంఘం అధ్యక్షురాలు ధనలక్ష్మి

విశాలాంధ్ర సంతబొమ్మాళి. అంగన్వాడి, ఆశావర్కర్లు, మధ్యాహ్న భోజనం పథకం నిర్వాహకులు సమస్య లు పరిష్కరించాలని, జిల్లా ఆశా వర్కర్ల సంఘం అధ్యక్షులు దుక్క ధనలక్ష్మి అన్నారు. దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రికసమ్మెలో భాగంగా బుధవారం సంతబొమ్మాళి ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంట్రాక్ట్ బేసిస్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు పర్మనెంట్ చేయాలని, వర్కర్లు హక్కులను అమలు పరచా లని డిమాండ్ చేశారు. ఈ మేరకు సంతబొమ్మాళి మండలం ఎంపీడీవో పి. జయంతి ప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల ప్రతినిధులు ఉద్యోగులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న 4200 కోట్లు ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

- జీవో నెంబర్ 77 రద్దు చేయాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. రవి
- పీడీఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ డిమాండ్

విశాలాంధ్ర-పలాస: రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ. 4200 కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి సి హెచ్ రవి, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్ యు) ఎం.వినోద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పలాస తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం పలాస తహసీల్దార్ కళ్యాణ చక్రవర్తికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏం వినోద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ రవి మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, ఉన్నత చదువులు చదువుకోవడానికి అడ్డుగా ఉన్న జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఏడాది నుంచి ఈ ఏడాది వరకు ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల ఇంజనీరింగ్ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బీటెక్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు ప్రభు త్వం నుంచి రానందున ఆ ఫీజులు విద్యార్థులే చెల్లించాలని కాలేజీ యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తల్లికి వందనం పథకాన్ని 15వేల రూపాయలు ఇంట్లో ఎంత మంది చదివితే అంత మందికి ఈ పథకా న్ని అమలు చేస్తామని చెప్పి నేడు షరతుల పేరుతో అనేక మందికి తల్లికి వందనం అమలు చేయని పరిస్థితి ఏర్పడిందన్నారు. పాలకులు చెప్పిన విధంగానే 13000 కాకుండా 15వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులు మెడికల్ విద్య చదువుకోడానికి అడ్డుగా ఉన్న 107, 108 జీవోను రద్దు చేయాలని కోరారు. రాష్ట్రంలో 17 నూతన వైద్య కళాశాలలో 80 శాతం పూర్తి అయ్యి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని వాటిని పి 4 విధానం తెచ్చి 66 సంవత్సరాలు కార్పొరేట్ ప్రైవేట్ వ్యక్తులకు లీజుకు ఇవ్వాలని నిర్ణయించుకొని 1800 మెడికల్ సీట్లను రద్దు చేయాలని కూటమి ప్రభుత్వం జాతీయ మెడికల్ కౌన్సిల్ కు లేఖ రాయడం ఒక రకంగా మెడికల్ విద్యను విద్యార్థులకు దూరం చేయడమే అవుతుందన్నారు. దీనిపై కూటమి ప్రభుత్వం ఆలోచించి మెడికల్ విద్యను ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులకు చేరువ చేసేలా నిర్ణయం తీసుకొని రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలని 107,108 జీవోను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. అలాగే సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో ప్రస్తుత ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సాయి, జిల్లా సహాయ కార్యదర్శి హరి కృష్ణ, సమితి సభ్యులు సోమేశ్ రాహుల్ పాల్గొన్నారు

షాపులలో మత్తు పదార్థాలు అమ్మకాలొద్దు : ఎస్ఐ కృష్ణ ప్రసాద్

విశాలాంధ్ర-మందస: విద్యాసంస్థలకు సమీపంలో ఉన్న షాపులలో మత్తును కలిగించేవి అమ్మకాలు చేయొద్దని షాప్ నిర్వాహకులకు మందస ఎస్ఐ కృష్ణ ప్రసాద్ హెచ్చరించారు. మంగళవారం రాత్రి మందస మండలం, హరిపురం విద్యాసంస్థలకు వంద మీటర్ల పరిధిలో ఉన్న షాపులను ఉన్నత అధికారులు ఆదేశాలతో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులతో కలిసి విద్యాసంస్థల పరిసరాల్లో ఉన్న షాపులను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంస్థల పరిసరాలలో ఉన్న షాపులలో సిగరెట్, గుట్కా, నిషేధిత పదార్థాలు విక్రయించ కూడదన్నారు. అనంతరం షాప్ యజమానులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరులో.. పాఠశాలల దగ్గర ఉన్న దుఖాణాల్లో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని కాశీబుగ్గ సి.ఐ తిరుపతిరావు అన్నారు. బుధవారం మండలంలో గరు డభద్ర గ్రామం జంక్షన్ వద్ద దుఖాణంలో తనిఖీలు నిర్వహించారు. ఆయనతో పాటు వజ్రపుకొత్తూరు ఎస్.ఐ బి.నిహార్, సిబ్బంది ఉన్నారు.

హిరమండలంలో.. పాఠశాలలకు 100 మీటర్లు దూరం వరకు పాన్ షాప్ లలో మాదక ద్రవ్యాలు అమ్మ వద్ద ని కొత్తూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ చింతాడ ప్రసాద్ షాప్ యజమానులను ఆదేశించారు. మండలం లో ప్రతీ పాఠశాల లకు అనుకోని దుకాణలు ఉంటున్నాయి ఎ షాప్ ల్లో కూడా ఖైని, గుట్కా, పాన్ పరాగ్, సిగరెట్లు, గంజాయి తదితరహాని కల్గించే ఏ వస్తువులు కూడా అమ్మరాదని షాప్ యజ మానులు ను ఆదేశించారు. బుధవారం హిర మండలం ఏటీ రహదారి ప్రక్కన గల పాన్ షాప్ లలో పోలీస్ లు మత్తు పదార్థాలు పై తనిఖీ లు నిర్వహించారు. ప్రజలకు హాని కలిగించే మత్తు పదార్థాలు అమ్మిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటా మని తెలిపారు. సీఐ వెంట పోలీస్ సిబ్బంది ఎస్సై, హిర మండలం ప్రభుత్వఉన్నత పాఠశాల హెచ్ ఎం టీ కేశవరావు, జోగారావు, రమేష్ తదితరులు ఉన్నారు.

పీవీఎన్ మాధవ్ ప్రమాణస్వీకరణ కార్యక్రమంలో ఎన్ఈఆర్

విశలాంధ్ర-శ్రీకాకుళం : విజయవాడ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్సీ పి.వి.ఎన్. మాధవ్ ప్రమాణ స్వీకరణోత్సవం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు(ఎన్ఈఆర్), రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి, విశాఖ నార్త్ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, ఇతర రాష్ట్ర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలపై మాజీ ముఖ్యమంత్రి చిత్రం : నిద్రావస్థలో సిబ్బంది

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: సరుబుజ్జిలి మండలంలోని పాలవలస సచివాలయం సిబ్బంది ఇంకా గత ప్రభుత్వ పరిపాలన లోనే పని చేస్తున్నారంటే నమ్మశక్యంగా లేదు కదా..! కానీ ఇదే వాస్తవం. దానికి నిదర్శనమే ఇప్పటికి సచివాలయం నేమ్ బోర్డు పక్కన జగన్ చిత్రం. బహుశా రాష్ట్రంలో ఇంకెక్కడా ఇలాంటి చిత్రం కానరాదు. అభిమానం ఉండటం సహజమే, అయితే అది పొంగి ఇలా బిల్డింగ్ నేమ్ బోర్డు వరకు వస్తే అధికారులు చర్యలు తీసుకోవలిసిందే. వేచి చూద్దాం మండల అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర- వజ్రపుకొత్తూరు: మండలం పరిధిలో గల 33కెవి లైన్‌కు తగిలిన చెట్టు కొమ్మలు తొలగింపు, మరమ్మతులు పనులు జరుగుతున్న నేపథ్యంలో ఈ నెల 11, 12తేదీల్లో వజ్రపుకొత్తూరు, మంచినీళ్లపేట, పల్లిసారధి, బెండి, పూండి, పాతటెక్కలి, దేవునల్తాడ గ్రామాలతో పాటు పరిసర గ్రామాల్లో విద్యుత్ నిలిపి వేయనున్నట్లు పలాస ఇ.ఇ యోగేశ్వరరావు తెలిపారు. ఈ విద్యుత్ అంతరాయాన్ని ప్రజలు సహకరించాలని తెలిపారు.

చల్లవానిపేట పిఎసిఎస్ చైర్ పర్సన గాడి స్వామి బాబు

విశాలాంధ్ర-జలుమూరు: జలుమూరు మండలం చల్లవానిపేట సహకార సంఘం చైర్ పర్సన్ గా సీనియర్ నేత లింగాలవలస సర్పంచ్ ప్రతినిధి దుంగ స్వామి బాబును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర జారీ చేసింది. నాలుగు దఫాలుగా భార్యా భర్తలు లింగాలవలస సర్పంచ్‌లుగా, రాణ మండల ప్రాదేశిక సభ్యుడుగా, చల్లవానిపేట సొసైటీ చైర్మన్‌గా కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులుగా పదవులు చేపట్టిన స్వామి బాబుకు చైర్ పర్సన్ పదవి ఇవ్వడం ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు ఆనంద వ్యక్తపరిచారు. తనకు చైర్పర్సన్‌గా నియమించిన స్థానిక శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి వారి కి ఇతర రాజకీయ ప్రతినిధులకు స్వామి బాబు అభినందన తెలిపారు.

మహిళా సంఘాల లెక్కలు పారదర్శకంగా ఉండాలి

ఐటీడీఏ ఏపీఎం పైడి కూర్మారావు

విశాలాంధ్ర-మందస: రాష్ట్ర పేదరిక నిర్మూలనా సంస్థ (సెర్ప్) పరిధిలో పంచ సూత్రాల ప్రకారం పనిచేస్తున్న స్వయం శక్తి సంఘాలన్నింటికీ నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్ మిషన్ (ఎన్.ఆర్.ఎల్.ఎం) ద్వారా జీవనోపాదులను కల్పించి ప్రతి మహిళను ఒక ఎంటర్ ప్రైనర్ గా తయారు చేయాలనే ప్రభుత్వ ఉద్దేశానికి అనుగుణంగా ప్రతి మహిళ సంఘంకు సంబంధించిన లెక్కలను సభ్యురాల వారీగా ఆన్ లైన్ లో పొందుపరిచి పారదర్శకంగా 'మన లెక్కలు మన బుక్కు'లో అనే వెబ్ సైట్ లో ఖచ్చితంగా పొందుపరచాలని వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు సిబ్బందికి సూచించారు. బుధవారం స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిబ్బంది సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంఘం తాలుక లెక్కలు సభ్యురాలి వారీగా వారి బుక్కులో ఉండేటట్లు చూడాల్సిన బాధ్యతను సంబంధిత సిబ్బంది తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ కోఆర్డినేటర్ తారకమోహన్, అకౌంటెంట్ కళ్యాణి తో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్లు ముఖలింగం ,స్వామి నాయుడు ,మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

వాబాయోగి వ్యాఖ్యాలు అర్థ రహితం

విశాలాంధ్ర-కవిటి: బెంతొరియా సామజిక వర్గంపై ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబాయోగి చేసిన వ్యాఖ్యాలు అర్థరహితమని బెంతొరియా జిల్లా సంఘం అధ్యక్ష,కార్యదర్శులు సుమన్ బిసాయి, దుదిష్టి మజ్జిలు అన్నారు. బెంతొరియాలకు 1973 నుంచి 2003 వరకు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు ప్రభుత్వ నిబంధనలు మేరకు జారీ చేసియున్నామని గిరిజన సంక్షేమ శాఖ మరియు రెవెన్యూ శాఖ అధికారులు నివేదికలు ఇచ్చారని అన్నారు. అయితే 1999లో మెమో నెం 22427 సీవీ,2.93 సాంఘిక సంక్షేమవారు బెంతొరియాలకు కుల ధ్రువీకరణ పత్రాలు జారీ కొరకు ఆదేశాలు జారీ చేసినప్పుడు ఆ మెమోని రద్దు చేయ్యాలని ఆదివాసీ వికాస్ పరిషత్ జనరల్ సెక్రటరీ ఎం.సింహాచలం ఏపీ హైకోర్ట్ నందు కేసు వేసినా సరైన కారణాలు లేకపోవడంతో కోర్టు రద్దు చేసిందని అన్నారు. బెంతొరియా సామాజిక వర్గంపై అసత్య ఆరోపణలు చేయడం తగదని, అసత్య ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసు కుంటామని అన్నారు. ఈకార్యక్రమంలో బెంతొరియాలు రమేష్ బిసాయి, ప్రభ బిసాయి పాల్గొన్నారు.

65 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-హిరమండలం: బుధవారం హిరమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పీ ఎం ఎస్ ఎం ఎ కార్యక్రమం ద్వారా 65 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని పీ హెచ్ సి వైద్యాధికారులు డా.ఫరూక్ హుస్సేన్, డా.. వి సాయి కుమార్ లు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యా ధికారులు మాట్లాడుతూ ప్రతీ నెలా 9వ తేదిన ప్రధాన మంత్రి మాతృత్వ సురక్షఅభియాన్ పథకం ద్వారా ప్రతీ గర్భిణీకి వైద్య పరీక్షలు ఉచిత మందులు ప్రెగ్నెన్సీ స్కానింగ్ తదితర పరీక్షలు అన్నీ ఉచితంగా సేవలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ప్రతీ గర్భిణీ స్త్రీ వినియో గించు కోవాలని తెలియజేశారు. జేమ్స్ ఆసుపత్రి నుండి స్త్రీ వైద్య నిపుణులు డా. భవ్య, రేడియోలజిస్ట్‌లు డా. కిశోర్. డా. శ్రీజ హాజరై సేవలందించారన్నారు. 65 మందికి స్కానింగ్‌లు నిర్వహించి, 18 మంది హైరిస్క్ గర్భిణులను గుర్తించారని తెలిపారు. ఈకార్యక్ర మంలో సిహెచ్ఓ టీ రామారావు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టండి : డిప్యూటీ ఎంపీడీవో

విశాలాంధ్ర-జలుమూరు: సారవకోట మండలం 35 గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని పంచాయతీ విస్తరణ అధికారి డిప్యూటీ ఎంపీడీవో ఏ ప్రభాకర్ రావు అన్నారు. బుధవారం తన కార్యాలయంలో కలిసిన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణంలో పలు సీజనల్ వ్యాధులు ప్రబలవచ్చు కనుకనే కాలువలు పరిశుభ్రం చేపట్టి బావులు, బోరింగులు, కాలువల్లో క్లోరినేషన్, చేయించాలని ప్రభాకర్ రావు కోరారు.

శుక్రవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-జలుమూరు: శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు సారవకోట విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో బుడితి ఉపకేంద్ర పరిధిలో సారవకోట గొర్రె బంద పరిసరాల్లో బుడితి అవలంగ, చీడుపుడి పురం, ధర్మలక్ష్మీపురం బొంతు చిన్న కిటాలపాడు మహా సింగి, కురుడింగి నారాయణపురం పెద్దలంబ మొదలగు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని ఆ శాఖ ఏఈ జజ్జి రమేష్ తెలిపారు. ఆ ప్రాంతంలో పలు మరమ్మత్తులు చేస్తున్నందున టెక్కలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అధికారి జి శంకర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు రమేష్ తెలిపారు.

ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-టెక్కలి: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా టెక్కలి పట్టణంలో స్థానిక విశ్వ జ్యోతి కళాశాల జంక్షన్ నుండి స్వామి వివేకానంద విగ్రహం వరకు సుమారు 3000 మందితో ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు అంగనేని ఆనంద్, పూర్వ ఏబీవీపీ కార్యకర్త తమ్మినాన ఆనందరావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నరేంద్ర చక్రవర్తి పాల్గొన్నారు. ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల యొక్క సమస్యల పరిష్కార కేంద్రంగా ఏబీవీపీ 77 సంవత్సరాలుగా పనిచేస్తుందని, అలాగే ఈ యొక్క సమాజం కోసం దేశం కోసం విద్యార్థి పరిషత్ అనేక విధాలుగా పనిచేస్తూ ప్రపంచంలో అతి పెద్ద విద్యార్థి సంస్థ గా ఉందని అన్నారు. ఇలాంటి విద్యార్థి సంస్థలో విద్యార్థులంతా భాగస్వామ్యం అయ్యి జాతీయ పునర్నిర్మాణంలో కూడా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిగిలివల్లి మదన్ కుమార్, కొన్ని మురళి, శ్యా మ్, అరవింద్, సంతోష్, ఆర్య, చందు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర-కవిటి: కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు.ఈ మేరకు బుధవారం కవిటి మండలం బి.గొనప పుట్టుగ పంచాయతీలో గల వత్రిపుట్టుగలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజలకు అందుతున్న పథకాలు, సమస్యలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,అన్నదాత సుఖీభవ వంటి పథకాలను త్వరలోనే అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెదేపా మండల పార్టీ అధ్యక్షులు పొందల కృష్ణారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ మాట్లాడుతూ ఏడాది పాలనలో సాధించిన విజయాలు, వైసీపీ ఐదేళ్ల పాలనలో చేసిన విధ్వంసాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు బెందాళం రమేష్, ఏఎంసీ చైర్మన్ మణిచంద్ర ప్రకాష్, పిఎసిఎస్ అధ్యక్షులు ఎర్ర బాసు ప్రధాన్,సిపాన వెంకటరమణ,జెడ్ఆర్యుసి ని సభ్యులు శ్రీనివాస్ రౌలో, కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చినబాబు, బెందాళం విజయ్ కృష్ణ, గొనప సంతోష్, సమల్లా సర్వేశ్వరరావు, బెందాళం తిరుమల కుమార్, తమరాల హరినాథ్, సదానంద రౌలో, బాసుదేవ్ రౌలో, పండి దేవేంద్రమూర్తి, పూడి రామారావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుకు బాలిక మృతి

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం శిలగాం పంచాయతీ పూడివీధిలో గొనప శాన్విత (11) పాము కాటుతో మృతి చెందింది. తల్లిదండ్రులు గొనప వామన మూర్తి, సునీతతో పాటు అన్నయ్య ఉన్నారు.వారు తెలిపిన వివరాలు ప్రకారం సోమవారం రాత్రి 11.53 పాప పడుకునే సమయంలో ద్రోణపాము తలపై కరడంతో పాపను హుటాహుటిన సోంపేట ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది.పాప శిలగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతుంది.బాలిక మృతితో తల్లిదండ్రులు, గ్రామంలో విశాదచాయలు అలుముకున్నాయి.

స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- సిఐటియు జిల్లా కార్యదర్శి సంగారు లక్ష్మీనారాయణ.

విశాలాంధ్ర-కవిటి: స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సంగారు లక్ష్మీనారాయణ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కవిటి బస్టాండ్ నుండి ఆశ వర్కర్స్ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధిం చుకున్న కార్మిక చట్టాల స్థానంలో కార్పొరేట్లకు ఊడిగం చేసే నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని,కనీస వేతనాలు అమలు చేయాల ని, అంతర్జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా పెట్రోలు డీజిల్ ధరలు తగ్గించాలని అన్నా రు.రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు టీ కేశవమ్మ, ప్రేమలత,కాశమ్మ , వుష్ప లత, దేవిక పాల్గొన్నారు.

సింహాచలం గిరిప్రదక్షిణలో విజయనగరం ఎంపీ

విశాలాంధ్ర-రణస్థలం: హిరణ్యకశిపుని సంహరించేందుకు దశావతారాలలో ఒక అవతారమైన నృసింహావతారం ధరించి రాక్షస సంహార అనంతరం సింహాచలంలో ఆ దేవదేవుడు కొలువై ఉండి భక్తుల కోర్కెలు తీర్చే దేవదేవుని గిరి ప్రదక్షిణ సందర్భంగా విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు సతీసమేతంగా గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. వారితో పాటు రణస్థలం మండలం కి చెందిన మేదరమెట్ల సునీత వెలిచేటి రాణి తది తరులు పాల్గొన్నారు.

ఆరు కేజీల గంజాయి స్వాధీనం ముగ్గురి అరెస్టు

పలాస: అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న రెండు కేసులకు సంబంధించి ఆరు కేజీల గంజాయి స్వాధీనం చేసుకొని ముగ్గురు ఒడిసా వాసులను అరెస్టు చేసి పలాస కోర్టులో హాజరుపరిచినట్లు కాశీబుగ్గ సీఐ వి.సూర్యనారాయణ తెలిపారు. బుధవారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ డబ్బులు సంపాదించడానికి గంజాయి రవాణా చేస్తున్నారని, పలాస రైల్వేస్టేషన్ వద్ద తమ సిబ్బంది మాటువేసి పట్టుకున్నట్లు తెలిపారు. తమిళనాడు రాష్ట్రం తిరువల్లూరు గ్రామానికి చెందిన రామమూర్తి దినేష్, కార్తీక్ లు ఒడిసా రాష్ట్రంనకు చెందిన రింకూ వద్ద నాలుగు కిలోల గంజాయిని రూ.12వేలకు కొనుగోలు చేసి చెన్నై తరలిస్తుండగా రైల్వే స్టేషన్ వద్ద పట్టుబడడంతో ఇద్దర్నీ అరెస్టు చేసామన్నారు. మరో కేసుకు సంబంధించి కటక్ (ఒడిసా)కు చెందిన చిత్తరంజన్ దాస్ పర్లాకిమిడి వద్ద కిలో గంజాయి కొనుగోలు చేసుకొని అమ్మకానికి తీసుకువెళ్తుండగా రైల్వేస్టేషన్ వద్ద తమ సిబ్బందికి పట్టుబడ్డారన్నారు. రెండు కేసులకు సంబంధించి మొత్తం ముగ్గురును అరెస్టు చేసామన్నారు.

విద్యాశాఖ మంత్రి లోకేష్‌ను కలిసిన భానోజీనాయుడు

విశాలాంధ్ర-రణస్థలం: విద్యా శాఖలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి, ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా భావితరాలకు మార్గదర్శకం చూపుతూ ఆంధ్రప్రదేశ్లో ఒక మంచి విద్యా వ్యవస్థను అందిస్తున్న విద్యా శాఖ మంత్రి నా రా లోకేష్ బాబుకి ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు బుధ వా రం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లా డుతూ మీరు అందిస్తున్న తల్లికి వందనం పథకం తల్లిదండ్రులలో ఆనం దం, పిల్లలలో విద్య పట్ల ఆసక్తి, అదే విధంగా ఉపాధ్యాయుల్లో ఉత్తేజం కలుగజేస్తున్నాయని అన్నారు.

కార్మిక హక్కులు కాలరాస్తే సహించం

జిల్లాలలో సార్వత్రిక సమ్మె విజయంతం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: కార్మిక హకులను కాలరాస్తు, లేబర్ చట్టాలు రద్దు చెయ్యడం దుర్మార్గం అని, కార్మిక హక్కులను కాల రాస్తే సహించేది లేదని, కార్మిక హక్కుల రక్షణకు పోరాటాలు మరింత ఉదృతం చేస్తామని వామపక్ష నాయకులు చిక్కాల గోవిందరావు, టి. తిరుపతి రావు, తాండ్ర ప్రకాష్, కొన్న శ్రీనివాసరావు, బొత్స సంతోష్, పి. తేజేశ్వర రావు, టి. ప్రకాష్ లు ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె లో భాగంగా బుధవారం కార్మికులు డైమండ్ పార్క్ నుంచి ఏడు రోడ్ల కూడలి వరకూ మహా ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం మార్చివేస్తుందని, కార్మిక కష్టాన్ని దోపిడీ చేసి దేశ సంపదను, దేశ పౌరుల శ్రమను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్ లను మార్చి వేస్తుందని, 8 గంటల పని దినాన్ని 10 గంటలకు చేయడం దుర్మార్గ మన్నారు. కార్మిక హక్కులను కాల రాస్తే సహించేది లేదని, కార్మికుల కన్నెర్ర చేస్తే ఎంతటి ప్రభుత్వాలైనా కూలిపోతాయన్నారు .ఈ కార్యక్రమం లో గోవర్ధన్ రావు, కళ్యాణి, నరసమ్మ, పలు వామపక్ష, కార్మిక , యువజన, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె విజయంతం

విశాలాంధ్ర-సోంపేట: దేశ వ్యాప్తంగా సమ్మెలో భాగంగా ఈరోజు కంచిలి మండల కేంద్రంలో సిఐటియు అలాగే రైతు సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ, బహిరంగ సభ జరిగింది ప్రైవేట్ కర్ణ ఆపాలని స్కీం వర్కర్లకి రెగ్యులర్ ప్రైవేట్ కరుణ ఆపాలని విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కరణ్ ఆపాలి అలాగే రైతులకు కనీసం మద్దతు ధర చట్టం చేయాలని లేబర్ కోడ్లు రద్దు చేయాలని చేయాలని కనీస వేతనం 26,000 ఉండాలని, స్కిన్ వర్కర్లనే రెగ్యులర్ చేయాలని ఉపాధి హామీ కనీస వేతనం 600 రూపాయలు ఉండాలని అనేక రకాల డిమాండ్లతో ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సంఘం యూనియన్ నాయకులు బల్లెడ రామారావు, పిట్ట కృష్ణ రఘునాథ్ వీఆర్ఏ సంఘం నాయకులు లోకనాథం, రాములమ్మ అలాగే రైతుసంఘం మండల కార్యదర్శి కప్ప గోపీనాథ్, అంగన్వాడి ఆశ వర్కర్లు హమాలీ వర్కర్లు అలాగే రైస్ మిల్ వర్కర్లు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను అందిస్తే సహించబోము

- సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరావు.

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: కార్మిక చట్టాలను పొందిస్తే సహించబోమని ఉద్యమాలను ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షుడు హనుమంతు ఈశ్వరరావు అన్నారు. బుధవారం కోటబొమ్మాళి మార్కెట్ నుండి కొత్తపేట కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అంగన్వాడి తో సహా అనేక కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని, వారి హక్కులను చట్టాల ను కాలు రాస్తున్నార ని ఆరోపించారు. ఈ సందర్భంగా పలు నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు డి. సుధా, స్థానిక కార్మిక సంఘం నేత గొందు నేలన్న పాల్గొన్నారు.

లేబర్ కోడ్ లు రద్దు చేసి కనీస వేతనాలు అమలు చేయాలి

కార్మిక సంఘాల నేతలు డిమాండ్

విశాలాంధ్ర-పలాస, మందస: కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన లేబర్ కోడ్ రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు, 8 గంటల పని దినాలు అమలు చేయాలని వామపక్షాలు, వామపక్షాలకు అనుబంధంగా ఉన్న కార్మిక సంఘాలు ట్రేడ్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ, మందసలో వామపక్షాలు ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు ఏఐటీయూసీ, సిఐటియు, ఏఐసీసీ టీ యు, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు జి.వాసు, గణపతి, వంకల మాధవరావు, టి.సన్యాసిరావులు మాట్లాడుతూ ఒప్పంద ఉద్యోగులు, పొరుగు సేవల ఉద్యోగులు, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చర్యలపై తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలు కార్మిక రంగం ఉద్యోగుల హక్కులను హరిస్తూ అణచివేత చర్యలకు కోరుకుంటున్నారని ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని వారు దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో బి సునీత, పి పద్మ, జయలక్ష్మి, బొకర సునీత, యం లావణ్య, వై హేమలత, పి లక్ష్మి, సభిత పాత్రో,రేవతి, బి శశిరేఖ, పి భానమ్మ, వై మనమ్మ, సి హెచ్ మురగన్, యం రవి, శంకర్, వెంకట్,పి నాగేశ్వరావు, కె దుష్యంత్,

పి డి యస్ యు నాయకులు యం వినోద్ కుమార్, ప్రజా సంఘాల నాయకులు టి అజయ్ కుమార్, ఎల్ ఐ సి యూనియన్ నాయకులు నల్ల సుబ్బారావు, జి గోవింద్, బి ఈశ్వరమ్మ, పికామేశ్వరరావు, పి కుసుమ, అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన పథకం, మున్సిపల్, హమాలి, జీడి, మోటార్ కార్మికులు రైతులు పాల్గొన్నారు.

పోలాండ్ తెలుగు సంఘం ఔదార్యం..మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర -వలాస: వలాస మండలం తర్లకోట పంచాయతీ. కైజోల గ్రామానికి చెందిన బుడత దామోదర్ గత మార్చి 21న పోలాండ్‌లో మృతి చెందాడు. తోటి కార్మికుని కుటుంబానికి అండగా సహాయం చేసే బాధ్యతను పోలాండ్ శ్రీకాకుళం తెలుగు సంఘం సభ్యులు తీసుకున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకుని కుటుంబ భవిష్యత్తు కోసం, అతని భార్య పిల్లలకు ఆదుకోవడానికి నిధులను సేకరించారు. పోలాండ్‌లో సేకరించిన 1,25,000 రూపాయలను కమిటీ సభ్యులు మధనాల జేజేరావు, బోర వసంత రెడ్డి, జనపన సతీష్ లు కై జోల చేరుకుని బుడత దామోదర్ కుటుంబాన్ని పరామర్శించి కుమారుడు బుడత నితిన్ పేరు మీద రూ. 65వేలు, రెండవ కుమారుడు బుడత నికిల్ పే రు మీద రూ.65వేలు డిపా జిట్ చేసి పత్రాలను భవిష్య త్తుకు భద్రత కల్పించడానికి తల్లికి అందజేసారు. ఈ సం ద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ముందుకు రావడంతో దామో దర్ కుటుంబానికి సహాయం చేయడానికి సాధ్యమైందన్నారు. . భవిష్యత్తులో కూడా ఇలాగే పోలండ్ గ్రూప్‌లో ఉన్న సభ్యులు స్పందించి మంచి మనసుతో ప్రతీ ఒక్కరినీ ఆదుకుంటారని పేర్కొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలు చెత్త సేకరణ కేంద్రాలు

విశాలాంధ్ర -సరుబుజ్జిలి: సరుబుజ్జిలి మండలంలోని పలు పంచాయతీలలో చెత్త సేకరణ కేంద్రంలో గత కొన్ని నెలలుగా చెత్త సేకరణ రిక్షాలు పనిచేయటం లేదు. గ్రామ పంచాయతీ నిధుల్లోంచి వాహనాలు రేపైర్స్ మరియు గ్రీన్ అంబాసిడర్ జీతాలు ఇవ్వాల్సి ఉండగా, పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉన్నాయి. పంచాయతీ నిధులు లెక్కకు మించి ఇతర కార్యక్రమాలకు వాడటం వలన చెత్త సేకరణ రిక్షాలు మూలానపడ్డాయి. గత ప్రభుత్వం పంచాయతీ నిధులు దారిమళ్లిస్తే కూటమి ప్రభుత్వం పంచియతీలకు ఎప్పటికప్పుడు నిధులు మంజూరు చేస్తుంది. మండల అధికారులు పూర్తిగా చెత్త సేకరణ కేంద్రాలు పరిశీలన గాలికి వదలటంతో ఈ కేంద్రాలు పేకాట క్లబ్‌లు గాను, అసాంఘిక కార్యకలా పాలకు నిలయంగాను మారుతున్నాయి. ప్రస్తుతం వర్షాకాలం అయినందున గ్రామాల్లో చెత్త పేరుకు పోయి తీవ్ర అంటువ్యాధులు ప్రబలే అవకాశం వుంది. కావున అధికారులు స్పందించి తక్షణం తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కొత్తకోట పీఏసీఎస్ డైరెక్టర్‌గా పైడి మురళి మోహన్

విశాలాంధ్ర -సరుబుజ్జిలి: సరుబుజ్జిలి మండల జనసేన అధ్యక్షులు పైడి మురళి మోహన్‌కు పిన్న వయస్సులోనే అరుదైన గౌరవం లభించింది. కొత్తకోట - ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం డైరెక్టర్ గా మురళి మోహన్ నియమితులయ్యారు. కష్టపడి పనిచేసేవారికి కూటమి ప్రభుత్వంలో గుర్తింపు లభిస్తుంది అన్నది వాస్తవ సత్యం, అందుకు నిదర్శనం పైడి మురళి మోహన్ పీఏసీఎస్. డైరెక్టరుగా ఎంపిక. అనితకాలంలోనే జనసేన మండల అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకొని రాత్రి - పగలు తేడాలు లేకుండా కష్టపడి, కూటమి ప్రభుత్వంలో కూన రవికుమార్ గెలుపులో కీలక భాగస్వాములయ్యారు. ఇది మురళి మోహన్ కు దక్కవలిసిన గౌరవమే అని పార్టీ సభ్యులు, కార్య కర్తలు శుభాకాంక్షలు తెలియపరిచారు. మురళి మాట్లాడుతూ నాకూ ఈ పదవి మరింత బాధ్యత పెంచు తుందని, రైతు అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు. నాకూ అవకాశం కల్పించిన కూటమి నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

ఐటిఐతోనే ఉద్యోగ అవకాశాలు

- స్కిల్ హైర్ సొల్యూషన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ధరణి కృష్ణ

విశాలాంధ్ర -టెక్కలి: ఐటిఐ సంస్థ తోనే అనేకమందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని స్కిల్ హైర్ సొల్యూషన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బి ధరణి కృష్ణ అన్నారు. మండలంలోని శ్రీ శిరిడి సాయి ప్రైవేట్ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (ఐటిఐ) కళాశాలలో బుధవారం స్కిల్ హైర్ సొల్యూషన్ ఆధ్వర్యంలో గ్లోబల్ అల్యూమినియం ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. స్కిల్ హైర్ సొల్యూషన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బి ధరణి కృష్ణ, హెచ్‌ఆర్ సిహెచ్ ఉమేష్ చంద్ర, ప్రతినిధులు కలిసి శిక్షణ పూర్తయినటువంటి 51 విద్యార్థులు ని సెలెక్ట్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ అధినేత మాట్లాడుతూ విద్యాసంస్థల నుంచి పారిశ్రామలకు మధ్య ఏర్పాటు చేస్తున్నటువంటి క్యాంపస్ డ్రైవ్లు మరెన్నో ముందుకు రావాలని నేరుగా విద్యార్థి తన భవిష్యత్తుకు బాటలు వేసుకునే వెసులుబాటు కల్పించాలని అన్నారు. ఇటువంటి పారిశ్రామిక శిక్షణ సంస్థల నందు 10వ తరగతి, ఇంటర్మీడియట్ తదుపరి శిక్షణ పొందడం ద్వారా విద్యార్థి వేగంగా తన యొక్క భవిష్యత్తును సక్రమమైన బాటలో పెట్టుకునేందుకు ఎంతగానో ద్రోహత పడతాయని మధ్య తరగతి విద్యార్థులు మరింత ఉన్నత స్థితిలోకి చేరేందుకు వృత్తి విద్య ఐటిఐ కోర్సులే కీలకమని స్కిల్ హెల్త్ సమస్త ప్రతినిధులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎస్ మన్మధరావు, ప్రిన్సిపాల్ బి ఈశ్వర్ రెడ్డి, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు ఘనంగా సన్మానం

విశాలాంధ్ర -కవిటి: మండల కేంద్రమైన కవిటి ఆటో స్టాండ్లో గల శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో సంవత్సర కాలంగా భజన చేస్తున్న భజన కళాకారులకు గ్రామాభివృద్ధి కమిటీ వారు ఘనంగా సత్కరించారు. ఈ మేరకు మంగళవారం రాత్రి భజన అనంతరం ఆలయ ప్రాంగణంలో భజన చేస్తున్న కళాకారులు బి దుర్గాప్రసాద్, బి హరి, ఆణింగి బాలరాజు, భీమయ్య, పాపయ్య రెడ్డి, భక్తులు గోవిందరావు, భగీరథ బెహరా, అంగదరావులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాండవ చంద్రశేఖర్, ఆరంగి మధు, ఆరంగి కృష్ణారావు, ఆరంగి రాజు, పులకల వెంకట్రావు, తెప్పల మోహనరావు, పోల్లాయి రుద్రయ్య,మొగిలిపురి సీతారాం, మొగిలిపూరి కృష్ణారావు, జన్ని లోకనాథం, మొర్రి ఆది నారాయణ, ఆరంగి రామ్కుమార్, గుడియా సుభాష్, తమరాల కేశవరావు, సుఖదేవ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళలు రక్షణ కోసం శక్తి యాప్ ఎంతగానో ఉపయోగకరం

విశాలాంధ్ర -టెక్కలి: మహిళలు రక్షణ కోసం శక్తి ఎంతగానో ఉపయోగపడుతుందని శక్తి టీమ్ హెడ్ కానిస్టేబుల్ గిరిధర్ అన్నారు. మండలంలోని లింగాలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం శక్తి యాప్ పై పోలీసులు అవగాహన కల్పించి మొబైల్ ఫోన్లో డౌన్లోడ్ చేయించారు. ఆపద సమయాలలో శక్తి యాప్ మహిళల రక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో పోలీస్ స్టేషన్ కు వెళ్ళవలసిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి సిబ్బంది, ఉపా ధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ వినియోగదారుల అవగాహన కార్యక్రమం ఎస్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక ఫోరం చైర్మన్ డాక్టర్ బి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు సత్యనారాయణ తో మాట్లాడుతూ గత కొన్ని సంవత్స రాలుగా మండలంలోని తొలిసూరుపల్లి పంచాయతీలో సైనిక్ నగర్ లో 200 కుటుంబాలు నివసిస్తు న్నాయని, ఈ మధ్యకాలంలో లోవోల్టేజ్ సమస్యల వలన ఇంటిలో ఉన్న ఫ్యాన్లు, టీవీలు, ఏసీలు, మోటర్లు పాడవుతూ కాలిపోతున్నాయని వివరించారు.

శాకంబరీ దేవిగా దర్శనమిచ్చిన అవలంగి నీలమని అమ్మవారు

విశాలాంధ్ర -జలుమూరు: సారవకోట మండలం అవలంగి గ్రామంలో కొలువైయున్న శ్రీ నీలమణి అమ్మవారు బుధవారం మధ్యాహ్నం శాకాంబర దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది బుధవారం, గురువారం గురుపౌర్ణమి సందర్భంగా అమ్మ మంచి అలంకరణతో భక్తులు దర్శనమిస్తుందన్నారు. సుమారు మూడు క్వింటాలు కూరగాయలతో అమ్మను అలంకరించారు. బుధవా రం సాయంత్రం అన్నం రాసితో భక్తులు పూజించి దర్శనం చేసుకోవచ్చని అర్చకులు భాస్కర తెలిపారు.

పాఠశాలలో మౌళిక సౌకర్యాల కల్పనకు కృషి

విశాలాంధ్ర -కవిటి: పాఠశాలల్లో మౌళిక సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు బుధవారం బి.గొనపపుట్టుగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వీరభద్ర రావు, ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఫరీదేపేటలో జ్వరాలపై పరిశీలన

విశాలాంధ్ర -ఎచ్చెర్ల: ఫరీదేపేటలో పలువురు జ్వరాలతో బాధపడుతుండడంతో డీపీవో భారతీ సౌజన్య బుధవారం గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో కొద్ది రోజులుగా పలువురు జ్వరాలతో ఇబ్బందిపడుతున్నారన్న విషయాన్ని తెలుసుకుని ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. పారిశుధ్య పరిస్థితుల మెరుగునకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.హరిహరరావు, ఎచ్చెర్ల పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉష్రశ్రీ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కొత్తకోట అమ్మినాయుడు, పం చాయతీ కార్యదర్శి కేశవరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సకాలంలో వైద్యం అందక ఇద్దరు బాలింతల మృతి

వీధిన పడ్డ కుటుంబం
రిమ్స్‌కు తరలించిన ఫలితం శూన్యం

విశాలాంధ్ర -జలుమూరు: సారవకోట మండలం బుడితి సామాజిక ఆసుపత్రి వైద్యాధికారి నిర్లక్ష్యానికి ఇద్దరు బాలింతలు మృతి చెందారు. బుడితి ఆరోగ్య కేంద్రంలో చేరిన వారిద్దరికీ ఈ నెల 23న ధనలక్ష్మికి 28న అరుణకు డెలివరీ డేట్ ఇచ్చారని వీరికి పురిటినొప్పులు రావడంతో సోమవారం మధ్యాహ్నం శస్త్ర చికిత్స చేశారు. వీరిద్దరికీ మగ శిశువులు జన్మించారు. శిశువులు ఆరోగ్యంగా ఉన్నప్పటికీ తల్లులు మాత్రం ఆపరేషన్ తర్వాత తీవ్ర అస్వస్థతకు గురై అపస్మారక స్థితిలో కి వెళ్లిపోయారని పరిస్థితి విషమించడంతో వైద్య సిబ్బంది వైద్యాధికారికి సమాచారం ఇవ్వడంతో వైద్యాధికారిని శోభారాణి పరీక్షించి బాలింతలు బంధువులకు చెప్పి సోమవారం అర్ధరాత్రి 12 గంటలు సమయంలో అంబులెన్స్ లో శ్రీకాకుళానికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి యూరిన్ బ్లాడర్ బ్లాక్ అయిందని చికిత్స చేసి వెంటిలేషన్ పై వారికి సాగించారు. ఎన్ని చేసినా ఆ బాలింతలు ప్రాణం వీడక తప్పలేదు. వారిద్దరుమృతి చెందినట్లు రిమ్స్ వైద్య అధికారులు నిర్ధారించి అంబులెన్స్ లో బుడితి పిహెచ్‌సీకి తరలించారు.

- సారవకోట పోలీస్ స్టేషన్లో సద్దుమణిగిన బాలింతల మృతి కేసు... బాధిత కుటుంబాలు బంధువులు బుధవారం ఉదయం సారవకోట పోలీస్ స్టేషన్ కు చేరుకుని వైద్యరాలు నిర్లక్ష్యం వలనే మా బంధువులు మరణించారని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పెద్దలు, బంధువులు పోలీసులు సమక్షంలో బాలింతల కుటుంబాన్ని ఆదుకునే దిశగా న్యాయం చేసే విధంగా కేసు లేకుండా రాజీ జరిగింది అనే విమర్శలు సర్వత్ర వినిపించాయి. బాలింతలకు వైద్యాధికారిని కుటుంబ సభ్యులు నష్టపరహారం

అందిస్తామని తెలియజేయడంతో కథ కంచికి చేరిందని అక్కడినుండి అంబులెన్స్ లో పాగోడు ఎలమంచిలి గ్రామాలకు మృతదేహాలు చేరుకున్నాయి. మృతదేహాలు వద్ద బాధ్యత కుటుంబాలు రోదన చూస్తే ప్రతి ఒక్కరికి హృదయ విదారబాదాకర వ్యక్తపరిచారు. ఈ విషయాన్ని నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం శ్రీనివాసరావుని వివరణ కోరగా బాలింతలు బంధువులు వచ్చారే తప్ప ఫిర్యాదులు చేయలేదని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో అరాచక పాలన, బాబు మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్

విశాలాంధ్ర -పలాస, ఆమదాలవలస : రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందని, అధికారంలోకి రావడానికి చంద్రబాబు నాయుడు అనేక హామీలు ఇచ్చి నెరవేర్చడం లేదని మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంలు అన్నారు. బుధవారం కాశీబుగ్గ జీఎంఈలో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు షూరిటీ.. మోసం గ్యారంటీపై పలాస నియోజకవర్గం వైసిపి నాయకులతో నిర్వహించిన విస్తృతస్థాయి కార్యకర్త సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ లను పక్కన పెట్టి వైసీపీ ని అడ్డుకుంటున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఒక రెడ్ బుక్ ఒకటే తెలుసునని.. తమ అధినేత జగన్ కు అన్ని బుక్ లు తెలుసునని అన్నారు. రాష్ట్రంలో రేపు రాబోయేది వైసీపీ ప్రభుత్వమేనని అధికారులు టిడిపి నాయకులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. గత ఎన్నికల్లో బాబు మాటలు నమ్మి అత్యాశతో ప్రజలు ఓట్లు వేశారని, ఏడాది లోనే ఇంత వ్యతిరేకిత ఎప్పుడైనా చూసామా..అని ప్రశ్నించారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ జిల్లాలో తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇసుక, మద్యంపై అడ్డగోలుగా దోచేస్తున్నారని విమర్శించారు. వైసీపీ పాలనలో 12 మెడికల్ కళాశాలలు, మరియు ఐదు ప్రభుత్వ ఆసుపత్రులు మంజూరు చేస్తే వాటిని కూటమి ప్రభుత్వం వాటిని అమ్ముకోవడానికి సిద్ధంగా ఉన్నారని విమర్శించారు. పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకులు కుంబా రవి బాబు మాట్లాడుతూ నాయకులు ఏమి చేసిన ప్రజలకు జవాబు దారి తనం తో ఉండాల ని, ప్రజాస్వామ్యం దేశంలో అనేక పార్టీ లు వచ్చి. ఎన్నో కనుమరుగు అయిపోయాయన్నారు దేశ రాజకీయల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయని ప్రభుత్వంపై ప్రజలకు వివరించి, చైతన్య పరిచే కార్యక్రమం ఇదే మొదటి సారి అని అన్నారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ రాష్ట్రానికి పట్టిన చీడపురుగు, పేదవాడి శత్రువు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆమదాలవలసలో..

రాష్ట్రంలో దుష్ట పరిపాలన సాగుతుందని రైతులు కనీస మద్దతు ధర లేక అల్లాడిపోతున్నారని చేసిన అప్పులు కట్టలేక పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక విల విల లాడిపోతుంటే వారిని పరామర్శించేందుకు వారి స్థితిగతులు తెలుసుకునేందుకు ప్రతిపక్షనేతగా జగన్మోహన్ రెడ్డి వెళుతుంటే ఎన్నో ఆంక్షలు విధించి ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కు తున్నారని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ అన్నారు. స్థానిక కళ్యాణ మండపంలో బుధవారం నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చింతాడ రవికుమార్ అధ్యక్షతన బాబు షూరిటీ మోసం గ్యారెంటీ పార్టీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎంత మంది ఎన్ని విధాలుగా వ్యతిరేకించిన ఆగే సింహం జగన్మోహన్ రెడ్డి కాదు అని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దా నాలను ఏడాది గడిచిన అమలు చేయలేదని బాబు ఇచ్చే షూరిటీ మోసం గ్యారంటీ అనేది తిరిగి పున రావృతం అయిందని గుర్తు చేశారు. 2014లో అధికారం చేపట్టిన చంద్రబాబు కమిటీలు తో కాలయాపన చేసి రాష్ట్ర అభివృద్ధిని తుంగలో తొక్కారన్నారు. ప్రస్తుతం ప్రశ్నించే వారిపై ఆంక్షలు విధించి ఆపై కేసులు నమోదు చేయించి ఇరకాటంలో పెట్టే

పని చేస్తున్నారే గాని ప్రజలకు ఇచ్చిన హామీని నెరవే ర్చడంలో ఇసుమంత కూడా శ్రద్ధ చూపడం లేదని దుయ్యపట్టారు. పార్టీ పరిశీలకులుగా విచ్చేసిన కే కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో దుష్ట పరిపాలన సాగుతుందని దీనిని అంతమొందిం చేందుకు కార్యకర్తలంతా కార్యోన్ముఖులు కావాలన్నారు. పాలన చేయలేని కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాటుపడుతూ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తు న్నారని ఇదేనా ప్రజాస్వామ్య పాలన అంటూ ప్రశ్నిం చారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మనమందరం సమన్వయంతో పనిచేసి ఆయన నిలిపిన చింతా డ రవికుమార్ ను దీవించి తిరిగి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసినంత వరకు నిరంతరం పార్టీ కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. చింతాడ రవికుమార్ నియోజకవర్గ ఇంచార్జ్ కాకుండా రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి అని పార్టీ నేతలు స్పష్టం చేశారు. నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావే శానికి విచ్చేసిన ప్రతి ఒక్కరిని పేరుపేరునా రవికు మార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొందూరు సరుబుజ్జిలి ఆముదాలవలస బూర్జ మండల పార్టీ ప్రతినిధులు మండల అధ్యక్షులు జడ్పిటిసిలు బూత్ కమిటీ సభ్యులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

సిఐటియు జిల్లా నాయకులు, సత్యన్నారాయణ

విశాలాంధ్ర-నరసన్నపేట: అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు, జిల్లా నాయకులు, సత్యన్నారాయణ, ఆర్.సురేష్‌బాబు అన్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం జంక్షన్ నుండి ఆర్టీసి కాంప్లెక్స్ వరకు భారీ ర్యాలీ సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు, సత్యన్నారాయణ, సురేష్‌బాబు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవైటీకరణ ఆపాలని నినాదాలు చేస్తూ, దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 46కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి, కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని అన్నారు. ఐ ఈ కార్యక్రమంలో టి.చలపతి రావు, ఎలక్ట్రికల్ ప్లంబింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు, తలసముద్రం మోహనరావు, నీలరాజు, బి.రమేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి, టి.లక్ష్మణరావు, బి.సూర్యనారాయణ, జి.బావాజీ, పి.సోమేశ్వరరావు, పి.సింహాచలం, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ప్రోజెక్ట్ నాయకులు, ఈ.భాగ్యలక్ష్మీ, టి.అమరావతి, ఎన్.పార్వతి, ఉషా, రోహిణి, ఆర్.హేమలత, ఆశ వర్కర్ల యూనియన్ మండల నాయకులు, ఐ.సంతోషి, జి.ఉషా, కె.పద్మ, వి.లక్ష్మీ, మధ్యాహ్న భోజన పథకం మండల నాయకులు, రాధ, కాంతమ్మ, రైతాంగం జిల్లా సహాయ కార్యదర్శి, కె.కొండయ్య, ఎం.మాధవరావు, సోమేశ్వరరావు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళా రేపు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: చిలకపాలెంలోని గణేష్ ఐటీఐలో మెగా జాబ్‌మేళాను ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్నట్టు ఐటీఐ ప్రిన్సిపాల్ పి.గజపతి తెలిపారు. ఐటీసీ లిమిటెడ్, ఇసూజ, హుందయ్ గ్లోవిస్, మోబిస్, ఇండోమిమ్, ఇండర్ కాఫీ ప్రైవేటు లిమిటెడ్, ఇన్నమ్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, డిక్సన్ తదితర కంపెనీలు ఈ జాబ్మేళాలో పాల్గొంటున్నాని చెప్పారు. జిల్లాలో ఆ సక్తి ఉన్న ఐటీఐ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈమేళాకుహాజరుకా వాలన్నారు.

ప్రణాళికాబద్ధంగా చదివితే అద్భుత ఫలితాలు

విశాలాంధ్ర -ఎచ్చెర్ల: విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివితే అ ద్భుత ఫలితాలు సాధించవ చ్చని ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాం పస్ డైరెక్టర్ డాక్టర్ కేవీజీడీ బా లాజీ అన్నారు. రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) పరిధిలోని శ్రీకాకుళం క్యాంపస్లో పీయూసీ పూర్తిచేసిన వారికి ఇంజనీరింగ్ బ్రాంచ్‌లను బుధవారం కేటాయించారు. ఈ క్యాంపస్లో ఇంజ నీరింగ్ లోని అన్ని విభాగాల్లో కలిపి 1020 సీట్లు ఉండగా మొదటి ఐదు ర్యాంకులను బాలికలు కైవసం చేసుకోవడం విశేషం. మొదటి ర్యాంకర్ చల్లా ప్రీతి ఈఈఈ, రెండో ర్యాంకర్ బి.నిఖిల ఎలక్ట్రానిక్స్, మూడో ర్యాంకర్ పి.సింధు, నాలుగో ర్యాం కర్ ఎ.నందిని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఐదో ర్యాంకర్ కె.లక్ష్మి మాధురి కంప్యూటర్ సైన్స్ బ్రాంచ్లను ఎంపిక చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏవో డాక్టర్ ముని రామకృష్ణ, డీన్ డాక్టర్ శివరామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ వాసు, డీన్ వెల్ఫేర్ జి.రవి, మోహన కృష్ణ చౌదరి పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర -నరసన్నపేట: మండలంలోని సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లకు చెందిన ఉపాధ్యా యులు బదిలీపై వెళ్తున్న సంద ర్భంగా బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు, వకుళ రత్నమాల ఘనంగా సన్మానం చేశారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, బి.అమ్మినాయుడు, ఎన్.హైమావతి, బి.సునీత, పిడి, టి.ఆనందరావు, కె.బి.కే.కిరణ్ తదితరులకు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పుష్పగుచ్ఛమందించి, శాలువతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

భీమా రంగంలో శత శాతం విదేశీ పెట్టుబడులు నిరోధించాలి

విశాలాంధ్ర -నరసన్నపేట: భీమా రంగంలో శత శాతం విదేశీ పెట్టుబడులు కేంద్ర ప్రభుత్వం నిరోధించాలని ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నరసన్నపేట బ్రాంచ్ అధ్యక్షులు, ఆర్.సురేష్‌బాబు అన్నారు. బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగస్వాములైన ఎల్.ఐ.సి ఉద్యోగులు కార్యాలయం ముందు కూర్చొని, సమ్మె చేశారు. ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ ఎల్ఐసి వాటాలు అమ్మకుండా బలోపేతం చేయటానికి తగిన చర్యలు తీసుకోవాలని, ఉద్యోగ, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26వేలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవైటీకరణ ఆపాలని, 8గంటల పని విధానం కొనసాగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

జిల్లా ఉపవైద్యశాఖ అధికారి డాక్టర్ మేరీ కేథరిన్

విశాలాంధ్ర -వలాస: లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని టెక్కలి ఉపవైద్య శాఖ అధికారి డాక్టర్ మేరీ కేథరిన్ అన్నారు. బుధవారం పలాస ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీవో జి వెంకటేష్ ఆధ్వర్యంలో మల్టీ లెవెల్ అప్రూవేటెడ్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మేరీ కేథరిన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకు లోబడి స్కానింగ్ సెంటర్లు నడవాలని కోరారు. నిబంధనలు లేని వాటిపై చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమం లో పలాస గైనకాలజిస్ట్ డాక్టర్ నాగ సుశీల, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి ప్రకాష్ రావు ,డిప్యూటీ తాసిల్దార్ భాగ్యలక్ష్మి ,సీనియర్ అసిస్టెంట్ కరుణ, ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షులు బోనేల గోపాల్, డిప్యూటీ హెచ్ ఇ ఓ విజయలక్ష్మి లీగల్ అడ్వైజర్ జగదీష్ ,చైల్డ్ లైన్ సూపర్వైజర్ జాస్మిన్ కుమారీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యం పై ప్రత్యేకత సాధించండి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సధించాలని టెక్కలి డి. ఎల్. పి. ఓ ఎల్.వి. రమణ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ ఎం లు, ఆశా వర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఆయనతోపాటు ఈ.ఓ.ఆర్. డి జే ఆనంద్‌రావు అన్నారు.

అంగన్వాడీ వర్కర్లు సమస్యలు పరిష్కరించాలి.

విశాలాంధ్ర -నందిగాం: తమ కున్న సమస్యలను రాష్ట్ర ప్రభు త్వం తక్షణం పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్లు డిమాండ్ చేశారు.ఈ మేరకు మం డల సీ పీఎం నాయకుడు సాంబమూర్తి ఆధ్వర్యంలో బుధవారం నందిగాం పుర వీధుల్లో నిరసన ర్యాలీ చేశారు. తమ సమస్యలు తీర్చాలని వారు కోరారు.

మెగా పేరెంట్స్ మీటింగ్‌కు సర్వం సిద్ధం

విశాలాంధ్ర-కవిటి: రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జూలై 10న (నేడు) ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో ఆయా పాఠశాలల యాజమాన్యం సమావేశాలను ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమ య్యారు. ఈ మేరకు బుధవారం బొరి వంక జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలను తహసిల్దార్ మురళీ మోహనరావు బెహరా పరిశీ లిం చారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం సనపల రామకృష్ణకు వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో రెవె న్యూ సిబ్బంది,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

దౌర్జన్యం చెరలో ధర్మారావు కోటర్స్ రోడ్డు...!

ఇరుకు దారి ఇరకాటంలో వాహనదారులు

విశాలాంధ్ర -ఆమదాలవలస: ప్రభుత్వం స్థానికులకు రాకపోకలకు ఇబ్బంది లేకుం డా పురపాలక సంఘ పరిధిలో సిమెంటు రహదారి నిర్మించారు. కల్వరి మె ట్ట ప్రాంతానికి వెళ్లే వారితో సైతం ధర్మారావు క్వార్టర్స్ నుంచి ప్రయాణికులకు వెళ్లేందుకు ఇబ్బందులు పలుకు తున్నాయి. ధర్మా రావు క్వార్టర్స్ రోడ్లో ప్రయాణించే వారికి అక్కడివారు దౌర్జన్యం చేస్తూ వారిని అటువైపుగా వెళ్లే వీలు లేదని అడ్డుకోవడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. అటువైపుగా వెళ్లే వాహనాలకు ఆటంకపరిచి వాహన దారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కల్వరి మెట్ట ప్రాంతం అంతా ప్రభుత్వ స్థలం అయినప్పటికీ స్థానికులు ఆక్రమించుకొని దౌర్జన్యానికి దిగుతున్నారు. దీంతో అటువైపు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇంటి ముందర ఆరడుగుల సిమెంట్ రోడ్డు పై దిమ్మలు వేసి, ఇరువైపులా పూల మొక్కలు వేసి వాటిని అడ్డగిస్తున్నారు అంటూ ప్రయాణికులను ఇబ్బందికి గురి చేస్తున్నారు. ముందు ఉన్న ప్రభుత్వ స్థలంలో కానీ మున్సిపాలిటీ నిర్మించిన సిమెంట్ దారి పై గాని ప్రయాణికులను వెళ్ళనీయకుండా అడ్డంగా కుర్చీలు వేసి అడ్డు కుంటున్నారని స్థానికులు ఆరోపి స్తున్నారు. అటువైపు ప్రయాణం చేయకూడదని ఆం క్షలు విధించిన వారిపై ఇటు మునిసిపల్ అధికారులు కానీ అటు పాలకులు గాని చర్యలు తీసుకోకపోవడం విశేషం. కల్వరి మెట్ట ప్రాంతం అంతా ఇప్పటికీ ఆక్రమ ణం లోనే ఉంది. ప్రభుత్వ స్థలంలో కూడా వ్యక్తుల అజ మాయిషీ పెరిగిపోవడం సమాజం ఎటువైపు నడు స్తుందన్న ఆలోచన కలుగుతుంది. ఇరుకు దారిలో వాహనాలు రాకపోకలకు ఇరకాటం కలుగుతుంది. రహదారిపై ఎంత దౌర్జన్యం జరుగుతున్న అధికారులు ధృతరాష్ట్ర పాలన చేస్తున్నారు.